అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 08, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :285 | పేజీలు :05


## మల్లన్న బ్రహ్మోత్సవాలకు రండి



- సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రి సురేఖ

03

- అవుట్ సోర్సింగ్ పద్ధతిన సెక్యూరిటీ గార్డు విధుల్లోకి ఏజెంట్లు
- సెక్యూరిటీ గార్డ్ కం ఏజెంట్ గా ఆఫీసులో పనులు
- అన్నీ తానై వ్యవహరిస్తున్న ఓ సెక్యూరిటీ గార్డు కం ఏజెంట్
- పని ఏదైనా తన ద్వారే జరిగేలా ఆఫీసులో పరిస్థితి క్రియేట్
- ఫైనాన్స్ సంస్థల వాహనాల రిజిస్ట్రేషన్లలో కీలకపాత్ర
- అవగాహనతో ఓ అధికారి సంపూర్ణ సహకారం
- పర్యవేక్షణ కొరవడటం వల్ల కూడా రెచ్చిపోతున్న వసూల్ రాజాలు
- రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో పరిస్థితి ఇది




# డ్యూయల్ రోల్

## (కలెక్షన్ సెలెక్షన్స్)

రవాణా శాఖ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తులు తమ హవా సాగిస్తున్నారు. ఆఫీస్ పనుల్లో అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. ప్రతి పని తమ ద్వారే జరిగేలా వాతావరణం క్రియేట్ చేసుకుంటున్నారు. వరంగల్ జిల్లా కార్యాలయంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ కొందరు తమ దారి రహదారి అనే రీతిలో నడుచుకుంటున్నారు. ఏజెంట్లు సెక్యూరిటీ గార్డ్ డ్యూటీలో చేరి డ్యూయల్ రోల్ నిర్వహిస్తున్నారు. సెక్యూరిటీ గార్డ్ కం ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారు. సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూనే ఆఫీస్ సమీపంలో ఏజెంట్ ఆఫీసు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా ఆఫీసులో ప్రతి కౌంటర్ వద్ద తమ ద్వారా వచ్చే పనులు మాత్రమే జరిగేలా పరిస్థితిని సృష్టిస్తున్నారు. ఆఫీసులోని ఓ అధికారి సహా కొందరు ఉద్యోగులు సహకరిస్తుండటంతో వసూల్ రాజాలు ఆడింది ఆట పాడింది పాట అన్నట్లు నడుస్తోంది. అలాగే గతంలో ఏజెంట్ గా పనిచేసిన ఓ సెక్యూరిటీ గార్డు ఫైనాన్స్ సంస్థలు బకాయిదారుల నుంచి తీసుకొచ్చిన వాహనాల రిజిస్ట్రేషన్లలో కీలక పాత్ర వహిస్తూ పెద్ద మొత్తంలో అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తున్నట్లు తెలిసింది. ఉన్నత స్థాయి పర్యవేక్షణ కొరవడం వల్ల కూడా ఆఫీసులో అక్రమ దందాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నట్లు తెలుస్తుంది.

02

– అక్షరదర్బార్, వరంగల్




## మెడికల్ దందా

- యథేచ్ఛగా నిషేధిత మందుల విక్రయం
- వరంగల్‌లో మెడికల్ షాపుపై డ్రగ్స్ కంట్రోల్ టీం దాడులు
- యజమానిపై కేసు.. పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

04



## కలెక్టర్ల బడిబాట

- వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల తనిఖీ
- సౌకర్యాలపై డాక్టర్ సత్యశారద, ప్రావీణ్య ఆరా..
- మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశాలు
- అపరిశుభ్ర వాతావరణంపై అసహనం

03

## భూపాలపల్లి ఆర్డీవోగా రవి

నలుగురు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నల్గొండ జిల్లా రెవెన్యూ అధికారి పి అమరేందర్ నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా బదిలీ అయ్యారు. కీసర ఆర్డీఓగా కే వెంకట ఉపేందర్ రెడ్డి, సిరిసిల్ల ఆర్డీవోగా పి సైదులు, భూపాలపల్లి ఆర్డీవోగా ఎన్ రవి నియమితులయ్యారు. భూపాలపల్లి ఆర్డీవోగా పని చేసిన ఎం మంగీలాల్ వరంగల్, హనుమకొండ పీప టూ స్పెషల్ కలెక్టర్ గా బదిలీ అయ్యారు. -అక్షరదర్బార్, భూపాలపల్లి

03



## చేదు వార్త



- తెలంగాణలో కేఎఫ్ బీర్లు బంద్
- సరఫరా నిలిపివేస్తూ యూబీఎల్ ప్రకటన

02

## డిజిటల్ అరెస్ట్‌తో జాగ్రత్త

- మోసాలకు గురైతే 1930 కు కాల్ చేయండి
- సైబర్ క్రైం ఏసీపీ విజయ్ కుమార్
- సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

03

బుధవారం
08.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక




# డ్యూయల్ రోల్

## కలెక్షన్.. సెలెక్షన్స్

- అవుట్ సోర్సింగ్ పద్ధతిన సెక్యూరిటీ గార్డు విధుల్లోకి ఏజెంట్లు
- సెక్యూరిటీ గార్డ్ కం ఏజెంట్ గా ఆఫీసులో పనులు
- అన్నీ తానై వ్యవహరిస్తున్న ఓ సెక్యూరిటీ గార్డు కం ఏజెంట్
- పని ఏదైనా తన ద్వారే జరిగేలా ఆఫీసులో పరిస్థితి క్రియేట్
- ఫైనాన్స్ సంస్థల వాహనాల రిజిస్ట్రేషన్లలో కీలకపాత్ర
- అవగాహనతో ఓ అధికారి సంపూర్ణ సహకారం
- పర్యవేక్షణ కొరవడటం వల్ల కూడా రెచ్చిపోతున్న వసూల్ రాజాలు
- రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో పరిస్థితి ఇది

అక్షరదర్బార్, వరంగల్ : రవాణా శాఖ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తులు తమ హవా సాగిస్తున్నారు. ఆఫీస్ పనుల్లో అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. ప్రతి పని తమ ద్వారే జరిగేలా వాతావరణం క్రియేట్ చేసుకుంటున్నారు. వరంగల్ జిల్లా కార్యాలయంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ కొందరు తమ దారి రహదారి అనే రీతిలో నడుచుకుంటున్నారు. ఏజెంట్లు సెక్యూరిటీ గార్డ్ డ్యూటీలో చేరి డ్యూయల్ రోల్ నిర్వహిస్తున్నారు. సెక్యూరిటీ గార్డ్ కం ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారు. సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూనే ఆఫీస్ సమీపంలో ఏజెంట్ ఆఫీసు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా ఆఫీసులో ప్రతి కౌంటర్ వద్ద తమ ద్వారా వచ్చే పనులు మాత్రమే జరిగేలా పరిస్థితిని సృష్టిస్తున్నారు. ఆఫీసులోని ఓ అధికారి సహా కొందరు ఉద్యోగులు సహకరిస్తుండటంతో వసూల్ రాజాలు ఆడింది ఆట పాడింది పాట అన్నట్లు నడుస్తోంది. అలాగే గతంలో ఏజెంట్ గా పనిచేసిన ఓ సెక్యూరిటీ గార్డు ఫైనాన్స్ సంస్థలు బకాయిదారుల నుంచి తీసుకొచ్చిన వాహనాల రిజిస్ట్రేషన్లలో కీలక పాత్ర వహిస్తూ పెద్ద మొత్తంలో అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తున్నట్లు తెలిసింది. ఉన్నత స్థాయి పర్యవేక్షణ కొరవడం వల్ల కూడా ఆఫీసులో అక్రమ దందాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నట్లు తెలుస్తుంది.

### - ఆఫీసులో అ... హవా

కొద్ది నెలలు క్రితం రవాణా శాఖ వరంగల్ జిల్లా కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ద్వారా ఓ సంస్థ నుంచి సెక్యూరిటీ గార్డుల నియామకం జరిగింది. ఈ సెక్యూరిటీ గార్డులుగా నియమితులైన వారిలో ఇద్దరు చాలా ఏండ్ల నుంచి ఇదే కార్యాలయం వద్ద ఏజెంట్లుగా పనిచేసిన వారైతే మరొకరు ఈ ఆఫీసులో సుమారు 13 ఏళ్లుగా ప్రైవేటు విధులు నిర్వహించిన వ్యక్తి కావడం గమనార్హం. ముఖ్యంగా సెక్యూరిటీ గార్డులుగా నియమితులైన ఇద్దరు ఏజెంట్లలో ఒకరు 15 ఏళ్ల నుంచి, మరొకరు 30 ఏళ్ల నుంచి ఏజెంట్ గా వ్యవహరించారు. వీరిద్దరిదీ వరంగల్. ప్రధానంగా 15 ఏళ్ల నుంచి ఇక్కడ ఏజెంట్ గా వ్యవహరించిన వ్యక్తి సెక్యూరిటీ గార్డ్ గా నియామకమైన తర్వాత ఈ ఆఫీసులో పెట్రేగిపోతున్నట్లు తెలిసింది. ఆఫీసులో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ ఆఫీసు సమీపంలో తన ఏజెంట్ కార్యాలయాన్ని అసిస్టెంట్ సహాయంతో కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఓ రాజకీయ పార్టీలోనూ చురుకైన పాత్ర పోషిస్తున్న ఈ సెక్యూరిటీ గార్డు రవాణా శాఖ జిల్లా కార్యాలయంలో తనదే హవా అనే రీతిలో ప్రవర్తిస్తుండటం చర్చనీయమైంది. ఆఫీసులోని కౌంటర్ల వద్దే ఉంటూ అ... తన పనులు మాత్రమే ఠంచనుగా జరిగేలా వాతావరణం సృష్టించుకుంటున్నట్లు సమాచారం. ఇతర ఏజెంట్ల పనులు ఆఫీసులో కాకుండా తనదైన శైలిలో అడ్డుపడుతున్నట్లు తెలిసింది. కొన్ని సందర్భాల్లో ఆఫీస్ లోని పోలీస్ కానిస్టేబుల్స్, హోంగార్డులను కూడా డ్యూయల్ రోల్ నిర్వహిస్తున్న ఏజెంట్ కం సెక్యూరిటీ గార్డ్ బెదిరింపులకు పాల్పడుతున్నట్లూ ప్రచారంలో ఉంది. ముఖ్యంగా ఏజెంట్లుగా పని చేసిన వారికి సెక్యూరిటీ గార్డులుగా ఈ ఆఫీసులో అవకాశం కల్పించటం ఈ పరిస్థితికి కారణమనే చర్చ ఇక్కడ జరుగుతుంది. శాఖ అధికారుల నుంచి ఆశించిన లభిస్తుండటం వల్లే సెక్యూరిటీ గార్డ్ కం ఏజెంట్ అ... ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.

రేపటి సంచికలో మరికొన్ని వివరాలు...

### - ప్రతి పనిలో అ.. మార్క్

ఈ ఆఫీసులో జరిగే ప్రతి పనిలో తన మార్క్ ఉండేలా సెక్యూరిటీ గార్డ్ కం ఏజెంట్ వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా ఫైనాన్స్ సంస్థలు వాయిదా డబ్బు చెల్లించని బకాయిదారుల నుంచి తెచ్చే వాహనాల రిజిస్ట్రేషన్లలో ఇక్కడ సదరు సెక్యూరిటీ గార్డ్ కం ఏజెంట్ ప్రధాన భూమిక వహిస్తున్నట్లు సమాచారం. ఫైనాన్స్ సంస్థలు బకాయిదారుల నుంచి తెచ్చే కారు, టాటా ఏస్, ట్రాక్టర్లు, ఇతర వాహనాలను ఇక్కడ రిజిస్ట్రేషన్లు చేయిస్తుండటం ద్వారా అ... రిజిస్ట్రేషన్ జరిగిన ఒక్కో వాహనానికి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేసి పంపకాలు జరుపుతున్నట్లు సమాచారం. ఇదే కాదు ఇతర పనుల్లోనూ అ... దే హవా నడుస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా ఆఫీస్ లోని ఓ అధికారి ఈయన అక్రమాలకు దన్నుగా నిలుస్తున్నట్లు టాక్.

# నో పర్మిషన్

- కేటీఆర్ తో కలిసి లాయర్ కూర్చోవద్దు
- ఫార్ములా- ఈ కార్ కేసులో హైకోర్టు తీర్పు

అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు అయ్యింది. ఫార్ములా– ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలూ విన్న న్యాయస్థానం సాయంత్రం 4 గంటలకు తీర్పు వెలువరించింది. ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని హైకోర్టు నిరాకరించింది.

### విచారణకు హాజరుకావాలి

కాగా, సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు అంగీకారం తెలిపింది. విచారణ సందర్భంగా విజిబుల్ డిస్టెన్స్ ఉందా? అని న్యాయస్థానం ఏఏజీ రజనీకాంత్ రెడ్డిని ప్రశ్నించగా.. ఉందని ఆయన న్యాయస్థానానికి తెలిపారు. అలాగే



విచారణ సమయంలో కేటీఆర్‌ను విండో నుంచి చూసే అవకాశం కూడా ఉందని, న్యాయవాది ఉండేందుకు లైబ్రరీ రూమ్‌లో ఏర్పాట్లు చేసినట్లు కోర్టు దృష్టికి ఏఏజీ తెచ్చారు. దీంతో కేటీఆర్ పక్కన నేరుగా విచారణలో పాల్గొనేందుకు రాంచందర్ రావుకు అనుమతి నిరాకరించింది.



# మద్యంప్రియులకు బ్యాడ్ న్యూస్

- తెలంగాణలో కేఎఫ్ బీర్లు బంద్
- సరఫరా నిలిపివేస్తూ యూబీఎల్ ప్రకటన




అక్షరదర్బార్, హైదరాబాద్: మద్యంప్రియులకు చేదు వార్త. రాష్ట్రంలో కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్ల సరఫరాను నిలిపివేస్తూ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ నిర్ణయం తీసుకుంది. కింగ్ ఫిషర్ (అన్ని రకాలు) బీర్ల అమ్మకాలు నిలిపివేస్తూ యూపీఎల్ ప్రకటన విడుదల చేసింది. 2019 నుంచి ధరలను సవరించకపోవడం, బకాయిలు చెల్లించకపోవడంతో తమకు భారీ నష్టాలు వస్తున్నాయని, గత్యంతరం లేక రాష్ట్రంలో బీర్ల సరఫరా నిలుపువేస్తున్నట్టు పేర్కొంది. దీంతో సంక్రాంతి పండుగకు ముందు మందు బాబులకు భారీ షాక్ తగిలినట్లు అయింది.



# రద్దీగా ఉన్న రోడ్లపై డ్రైవింగ్ నేర్చుకోవద్దు

- ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి
- ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

అక్షర దర్బార్, హైదరాబాద్: ట్రాఫిక్ రూల్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, రద్దీగా ఉన్న రోడ్లపై డ్రైవింగ్ నేర్చుకోవద్దంటూ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పేర్కొన్నరు. బుధవారం ఎక్స్ వేదికగా ఒక వీడియో పోస్ట్ చేశారు. 'హర్యానాలోని కైతాల్ లో నాలుగు రోజుల క్రితం ఓ ప్రమాదం జరిగింది. డ్రైవింగ్ నేర్చుకుంటున్న వ్యక్తి వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అందుకే రద్దీగా ఉన్న రహదారులపై డ్రైవింగ్ నేర్చుకోవడం ప్రమాదకరం.' అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాల నుండి తమను తాము, ఇతరులను రక్షించుకోవచ్చని పేర్కొన్నారు.

# కలెక్టర్ల బడిబాట

- వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల తనిఖీ
- సౌకర్యాలపై డాక్టర్ సత్యశారద, ప్రావీణ్య ఆరా..
- మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశాలు
- అపరిశుభ్ర వాతావరణంపై అసహనం

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పీ ప్రావీణ్య బుధవారం బడిబాట పట్టారు. హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య లష్కర్ బజార్ ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేయగా, వరంగల్ కలెక్టర్ అబ్బని కుంట యాకుత్‌పురలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సరిపడు భోజనం అందించాలని ఆదేశించారు. కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్‌లను పరిశీలించి సిలబస్ ప్రకారంగా పాఠాలను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. యాకుత్‌పురలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో అపరిశుభ్రమైన వాతావరణం చూసి కలెక్టర్ డాక్టర్ సత్య శారద అసహనం వ్యక్తంచేశారు. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. పదోతరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్లతో పాటు డిక్షనరీస్ పంపిణీ చేశారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద


భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

# మెనూ పాటించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం
- హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హన్మకొండ: ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. బుధవారం లష్కర్ బజార్ ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కిచెన్ షెడ్, తాగునీరు, టాయిలెట్స్ పరిశుభ్రతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సరిపడు భోజనం అందించడం జరుగుతుందా అని పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఉమను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్‌లను పరిశీలించి సిలబస్ ప్రకారంగా పాఠాలను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతులకు మేలు

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
- భూభారతి చట్టంపై అధికారులతో సమీక్ష

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూ పరిపాలనలో నూతన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రైతులు, భూ యజమానుల హక్కుల రక్షణ, భద్రతకు భూభారతి బిల్లును అమల్లోకి తేనున్నట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ వివాదాలకు కోర్టుల చుట్టూ తిరగకుండా జిల్లా స్థాయిలోనే రెండు అప్పీళ్ల వ్యవస్థలు ఉంటాయని, ధరణి స్థానంలో 19 సెక్షన్లతో తెలంగాణ భూభారతి ఆర్వోఆర్-2024 బిల్లును ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టులతో జాగ్రత్త

- మోసాలకు గురైతే 1930 కు కాల్ చేయండి
- సైబర్ క్రైం ఏసీపీ విజయ్ కుమార్
- సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

అక్షరదర్బార్, హన్మకొండ: సైబర్ జాగ్రత్త కార్యక్రమంలో భాగంగా స్థానిక హంటర్ రోడ్‌లోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ పోలీసులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం ఏసీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నారో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ అంటూ మోసాలకు పాల్పడుతున్నారని అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసులు డిజిటల్ అరెస్ట్ చేయరని, యూనిఫాం ధరించి వీడియో కాల్ ద్వారా డిజిటల్ అరెస్టు చేస్తాం అంటూ నేరగాళ్ళ బెదిరింపులకు కంగారు పడవద్దని సూచించారు. ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయాలని. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసానికి గురైతే తక్షణమే 1930 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందేందుకు అవకాశం వుంటుందని ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్ స్పెక్టర్ రవి, సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న క్రైం ఏసీపీ విజయ్ కుమార్


రికార్డులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో విద్యాలత

# ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

రికార్డులను పరిశీలించిన జెడ్పీ సీఈఓ విద్యాలత

అక్షర దర్బార్,శాయంపేట: శాయంపేట ఎంపీడీవో కార్యాలయాన్ని హన్మకొండ జెడ్పీ సీఈఓ ఎం.విద్యాలత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. శాయంపేట మండల పరిషత్ గతంలో వరంగల్ జిల్లాలో ఉండేదని, నూతనంగా హన్మకొండ జిల్లాలో ఇటీవల చేర్చినట్లు తెలిపారు. కార్యాలయంలోని సిబ్బందితో పాటు ఎంపీడీవో కూడా సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని తహరాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి భోజనశాలను, తాగునీరు, టాయిలెట్స్ ను పరిశీలించారు. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెక్ తో పాటు నర్సరీని సందర్శించారు. ఆమెవెంట వీఆర్వో సీసీ మానస, ఎంపీడీవో ఫణిచంద్ర, సిబ్బంది ఉన్నారు.

# అధైర్య పడొద్దు..

- తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

అక్షర దర్బార్ మల్హర్ : బాధిత కుటుంబం అధైర్య పడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన మందపల్లి మదునమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం మృతురాలు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి యాదవ్, నాయకులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, సబ్బిడి రమణారెడ్డి, కాటం మధూకర్ రెడ్డి, బండారి నర్సింగరావు, తోట స్వామి, తాళ్ల రాజేందర్, సుధాకర్, బియ్యని రాజమొగిలి, అడ్వాల మహేష్, శ్రీనివాస్, పర్శ రాజు, కీర్తి రాములు ఉన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఇప్ప మొండయ్య



విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న దాతలు

# దాతల సహకారం అభినందనీయం

అక్షర దర్బార్ మల్హర్ : దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సదానందం అన్నారు. తాడిచెర్ల గ్రామంలోని SC కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ నాయకులు కేసారపు సురేందర్,ఇందారపు రాకేష్, గుగ్గిళ్ల రాజకుమార్ ఆధ్వర్యంలో ప్లేట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సదానందం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చెంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చెంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందారపు ప్రభాకర్, బూడిద చెంద్రయ్య, బండి రణధీర్ రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

బుధవారం
08.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



మహిళా రైతును ఈడ్చుకెళ్తున్న పోలీసులు, ఆత్మహత్యకు పాల్పడిన మహిళారైతు(బాక్సులో)

# ఎలికేశ్వరంలో హైటెన్షన్..!

- పరిహారం ఇచ్చేవరకు పనులు జరగనివ్వమన్న రైతులు
- తగ్గేదేలే అంటున్న పోలీసులు
- ఆత్మహత్యకు యత్నించిన మహిళా రైతు
- ఆసుపత్రికి తరలించిన పోలీసులు

అక్షర దర్బార్, మహాదేవపూర్ :చిన్న కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఎలికేశ్వరంలో జరుగుతున్న కెనాల్ పనులతో భూములు కోల్పోతున్న రైతులు నష్ట పరిహారం అందించే వరకు పనులు జరగనివ్వమని అడ్డుకుంటున్నారు. గత మూడు రోజులుగా పోలీసుల పహారాలో అధికారులు పనులు నిర్వహిస్తుండగా రైతులు అడ్డుకుంటున్నారు. మంగళవారం రాళ్ల బండి రజిత పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించగా పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా బుధవారం ఆమె తల్లి రాళ్ల బండి కమల పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా పోలీసులు వెంటనే మహాదేవపూర్ పీహెచ్సీకి తరలించారు. అటు రైతులు పరిహారం అందించే వరకు పనులు జరగనివ్వమని అడ్డుకుంటుండగా ఇటు పోలీసులు, అధికారులు పనులు నిర్వహించేలా తగ్గేదేలే అంటూ అత్యుత్సాహం చూపటం పలు విమర్శలకు దారితీస్తోంది. పోలీసుల అత్యుత్సాహంతో ఎలికేశ్వరం గ్రామంలో హై టెన్షన్ నెలకొంది.

### ఆత్మహత్యకు యత్నించిన మహిళా రైతు

పోలీసుల ప్రోత్బలంతో పరిహారం చెల్లించకుండా అధికారులు కెనాల్ పనులు నిర్వహిస్తుండగా రాళ్ల బండి కమల అనే మహిళ ఆత్మహత్యకు యత్నించగా వెంటనే ఆమెను పోలీసులు తమ వాహనంలో వేసుకొని మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు.

### రైతులపై పోలీసుల జులుం

భూమి కోల్పోతున్న రైతులపై పోలీసులు జులుం చూపించటంతో గ్రామంలో ఉత్కంఠ నెలకొంది. రైతులతో పోలీసులు ప్రవర్తిస్తున్న తీరు పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి. మంత్రి శ్రీధర్ బాబు అండదండలతోనే పోలీసులు అత్యుత్సాహంతో రైతులపై దౌర్జన్యం చేస్తున్నారని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు.

### వాహనం కింద పడుకుని రైతు నిరసన

తమను అకారణంగా అడ్డుకుంటున్నారని, తమ భూములను దౌర్జన్యంగా లాక్కుంటున్నారని ఆవేదన చెందిన రైతు పోలీస్ జీప్ కింద పడుకొని నిరసన తెలుపటం గమనార్హం.

### బాధితురాలిని పరామర్శించిన తహసీల్దార్

పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళను స్థానిక తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ పరామర్శించారు. న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చి మెరుగైన చికిత్స కోసం భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించాలని వైద్యుడికి సూచించగా, ఆమె కుటుంబ సభ్యులు ససేమిరా అనడంతో వెనుదిరిగి వెళ్లారు.

### తహసీల్ ఎదుట రైతుల ధర్నా

భూములు కొలుపుతున్న రైతులు మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తమకు నష్టపరిహారం అందించే వరకు భూముల్లో పనులు నిర్వహించవద్దని పోలీసులతో తమపై దాడులు జరుపుతున్నారని వెంటనే వాటిని ఆపివేయాలని రైతులు ధర్నా నిర్వహించారు.



## కౌండిన్య పరపతి సంఘం బలోపేతానికి కృషి చేయాలి

- గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్
- తొర్రూరులో సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్,తొర్రూరు: కౌండిన్య సహకార పరపతి సంఘం బలోపేతానికి కృషి చేయాలని గోపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ కోరారు. సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం పట్టణ కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌండిన్య సహకార పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్, కోశాధికారి పరిధిల వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి పెరుమాండ్ల రవి గౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం గౌరవ సలహాదారులు వెంకన్న గౌడ్, రమేష్ గౌడ్, దేవేందర్ గౌడ్, ఆడిట్ కమిటీ మెంబర్ ముత్తిలింగం గౌడ్, ఎస్ఎస్టీపీఏ అధ్యక్షులు అశోక్ గౌడ్, వెంకన్న గౌడ్, శోభన్ బాబు, జీఎస్పీఎస్ కోశాధికారి నరసయ్య గౌడ్, కుమార్ గౌడ్, వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక పూజలు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం రోజున ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నట్లు కాలేశ్వర దేవస్థానం ఈవో మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. ముక్కోటి ఏకాదశి ని పురస్కరించుకొని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో ఉదయం 4:30 గంటల నుండి స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం నిర్వహించబడుతుందని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ జరుగుతుందని, భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## మెడికల్ షాపులో నిషేధిత టాబ్లెట్లు విక్రయం

### యజమానిపై కేసు.. పీఎస్ కు తరలింపు

అక్షరదర్బార్, హన్మకొండ: డ్రగ్స్ కంట్రోల్ టీం అధికారులు బుధవారం సాయంత్రం వరంగల్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలోని గుడ్ హెల్త్ మందుల షాపుపై దాడి చేశారు. ప్రభుత్వ నిషేధిత మత్తు టాబ్లెట్లను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తునట్లుగా గుర్తించి టాబ్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమానిని అదుపులోకి తీసుకుని ఇంతేజార్ గంజ్ పోలీసులకు అప్పగించారు. తనిఖీల్లో ఇన్ స్పెక్టర్ సురేష్, ఆర్ఐ శివ కేశవు లు, ఇన్స్ స్పెక్టర్ అరవింద్ కుమార్, ఆర్ఎస్ఐ పూర్ణ ఉన్నారు.

## జర్నలిస్టు తిలక్ కుటుంబానికి సీఐ పరామర్శ..



మృతడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీఐ రంజిత్

అక్షర దర్బార్, శాయంపేట : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన శాయంపేట నవ తెలంగాణ రిపోర్టర్ బాల్నే తిలక్ కుటుంబాన్ని పరకాల రూరల్ సీఐ రంజిత్ కుమార్ బుధవారం పరామర్శించారు. పాత్రికేయుడు తిలక్ ఆకస్మిక మరణం తీరని లోటు అని, భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్, ట్రైనీ ఎస్సై, ఏఎస్ఐ పాల్గొన్నారు.

## నిరుపయోగంగా బస్టాండ్ మరుగుదొడ్లు

- వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి
- దళిత సంఘ మండల అధ్యక్షుడు మారపల్లి సుధాకర్



అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని ప్రయాణికుల ప్రాంగణంలో మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని దళిత సంఘం మండల అధ్యక్షుడు మరపల్లి సుధాకర్ అన్నారు. బుధవారం ఆయన బస్టాంప్ లోని మరుగుదొడ్లను పరిశీలించి, మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన ప్రయాణికుల ప్రాంగణంలోని మరుగుదొడ్లు నిర్వహణ లేక చెత్తాచెదారంతో నిండిపోయిందని, ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే అధికారులు స్పందించి ప్రయాణికుల ప్రాంగణంలోని మరుగుదొడ్లను ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన కోరారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్లకు భూములను గుర్తించండి

### భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ




అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుకు భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, డీఆర్డీఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, విద్యుత్తు, డీఆర్డీఏ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంట్స్ నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా నుండి 150 ఎకరాలు ఇవ్వాల్సి ఉందని ఇప్పటి వరకు 28 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో స్మాల్ అండ్ మైక్రో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు 5 ఎకరాలు గుర్తించాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు, విద్యుత్ శాఖ డీఈలు, ఏఈలు, డీఆర్డీఏ ఐపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people

బుధవారం
08.01.2025
www.aksharadarbar.com



# ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

- చట్టాన్ని ఉల్లంఘించే వారిని వదలొద్దు
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- నర్సంపేట ఏసీపీ కార్యాలయం తనిఖీ



నర్సంపేట ఏసీపీ కార్యాలయంలో మొక్కను నాటుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, నర్సంపేట: ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సంపేట ఏసీపీ కార్యాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతోపాటు, కేసుల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యంపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌తోపాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. నేరాల కట్టడి కోసం అధికారులు మరింత శ్రమించడంతోపాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దన్నారు. సమాజంలో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులతో కలిసి ఏసీపీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ఈఏ ఎస్పీ మానాన్ భట్, ఏసీపీ కిరణ్ కుమార్, నర్సంపేట డివిజనల్ ఇన్స్‌స్పెక్టర్ రమణమూర్తి, దుగ్గొండి, నెక్కొండ రూరల్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్లు సాయి రమణ, చంద్రమోహన్, ఎస్సైలు అరుణ్ కుమార్, రవి, మహేందర్, గోవర్ధన్, రాజేష్ రెడ్డి, రఘుపతి పాల్గొన్నారు.



సీఎంకు స్వామి వారి పట్టువస్త్రాలు అందజేస్తున్న మంత్రి కొండా సురేఖ

## ఐలోని మల్లన్న బ్రహ్మోత్సవాలకు రండి

- సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేసిన మంత్రి సురేఖ
- స్వామివారి తీర్థప్రసాదాలను అందించిన ఆలయ ఈవో, అర్చకులు
- ఈ నెల 13 నుంచి బ్రహ్మోత్సవాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: హన్మకొండ జిల్లా ఐనవోలు మండలకేంద్రంలో జనవరి 13 నుంచి అంగరంగ వైభవంగా జరిగే మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానపత్రిక అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, సిబ్బంది స్వామివారి తీర్థప్రసాదాలను అందించి, శేష వస్త్రాలతో సత్కరించారు. అర్చకులు రేవంత్ రెడ్డికి వేదాశీర్వచనం అందించారు. జానపదుల జాతరగా ఖ్యాతికెక్కిన ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాల వైభవాన్ని, దేవాలయ చారిత్రక నేపథ్యాన్ని, ఆలయ ప్రాశస్త్యాన్ని ఆలయ సిబ్బంది, అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. అంతకుముందు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, అర్చకులు హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్ లో మంత్రి కొండా సురేఖను వారి నివాసంలో కలిసి మల్లన్న బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఆలయ సిబ్బంది మంత్రికి మల్లికార్జున స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి, శాలువాతో సత్కరించారు. జనవరి 13 నుంచి ఉగాది పర్వదినం వరకు వైభవోపేతంగా నిర్వహించే మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ, పోలీస్, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఆర్టీసీ తదితర శాఖలు చేపడుతున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ జాతరను విజయవంతం చేయాలని సూచించారు. భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈవోను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈవో కిరణ్ కుమార్, ప్రధానార్చకులు రవీందర్ శర్మ, అర్చకులు నరేష్ శర్మ, భాను ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మే 1 తర్వాతే కొత్త నోటిఫికేషన్లు

### గ్రూప్ -3 ప్రైమరీ కీ విడుదల చేసిన టీజీపీఎస్సీ

అక్షరదర్బార్, హైదరాబాద్ : కొత్త ఏడాదిలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు టీజీపీఎస్సీ గుడ్ న్యూస్ వినిపించింది. మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31వ తేదీలోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ప్రభుత్వం ఇచ్చిన ఖాళీలపై కసరత్తు చేసి మే 1 నుంచి నోటిఫికేషన్లు ఇస్తామని పేర్కొంది. నోటిఫికేషన్లు జారీ అయ్యాక 6 నుంచి 8 నెలలలోపు ఉద్యోగాల భర్తీ చేపడుతామని స్పష్టం చేసింది. ఇక గ్రూప్ –3కి సంబంధించి ప్రాథమిక కీ విడుదల చేసింది టీజీపీఎస్సీ. జనవరి 12వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఇక గ్రూప్ –2 ప్రాథమిక కీ కూడా మరో రెండు రోజుల్లో విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పని చేస్తున్నట్లు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.

## అప్పులు తీర్చేందుకు చోరీలు

- దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్
- 24 గంటల్లోనే చేధించిన పోలీసులు
- నిందితుడి నుంచి నగలతోపాటు రూ. 26. 50 లక్షల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అక్షరదర్బార్, మహబూబాబాద్ : అప్పులు తీర్చేందుకు దారి లేకపోవడం, సులువుగా సంపాదించొచ్చనే అత్యాశతో చోరీలకు పాల్పడుత ున్న వ్యక్తి పోలీసులకు చిక్కాడు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో నిన్న జరిగిన దొంగతనం కేసును 24 గంటల్లోనే పోలీసులు చేధించారు. నిందితుడు మండలకేంద్రానికి చెందిన కోటగిరి రవిని అదుపులోకి తీసుకుని అతడి నుంచి బంగారం, వెండి ఆభరణాలతోపాటు రూ. 26 లక్షల 50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ వివరాలు వెల్లడించారు.






మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## సోలార్ పవర్ ప్లాంట్లకు స్థలాలు గుర్తించాలి

- రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ఆర్డీవోలు, ఎస్డీసీలు, తహసీల్దార్లతో సమీక్ష

అక్షరదర్బార్, జనగామ: జిల్లాలోని క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, ఎస్డీసీలు, అన్ని మండలాల తహసీల్దార్ లతో సోలార్ పవర్ ప్లాంట్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, రేషన్ షాపులు, తదితర అంశాలపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు జిల్లాలో ఖాళీ స్థలాలను గుర్తించాలని, మొత్తం జిల్లాలో గల 77 సబ్ స్టేషన్లలోని 2 కి.మీల పరిధిలో 1 మెగా వాట్‌కు 5 ఎకరాల భూమి అవసరం అన్నారు. ఈ మేరకు మొత్తం 150 ఎకరాల ఖాళీ భూములను గుర్తించాలని సూచించారు. అలాగే నీటి పారుదలశాఖ పరిధిలో గల ఖాళీ స్థలాలను గుర్తించి మండల, గ్రామాల వారీగా ఎంత భూమి ఉంది అనే పూర్తి వివరాలతో రేపటిలోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి అన్ని మాడ్యూల్స్ లోని ఏదైనా టెక్నికల్ సమస్యలు, ఉపయోగించే విధానంలో కలిగే సమస్యలు, మరింత అభివృద్ధికి గల సూచనలతో మండలాల వారీగా పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని సూచించారు. రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, వాటిల్లోని రిజిస్టర్లన, రికార్డుల నిర్వహణను సక్రమంగా, నిత్యం పర్యవేక్షించాలని, అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.